P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.49/2021/SP/TS

Date: 03-11-2021

# ప్రత్యేక సమావేశము

(ఆదివారం, 5 డిసెంబర్' 2021 ఉ: గం.10:00ల నుండి సా: గం.4:00ల వరకు)
{వేదిక: ఈశ్వరమ్మ సేవా సదన్, శివం ప్రక్కన, హైదరాబాద్}

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు
ప్రేమపూర్వక సాయిరాం!

ప్రేమ స్వరూపులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, ఆదివారం, 5 డిసెంబర్' 2021 నాడు ఉదయం గం.10:00 నుండి సాయంత్రం గం.4:00ల వరకు అఖిలభారత అధ్యక్షుల ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్రస్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఈ సమావేశమునకు ఈ క్రింది బాధ్యులు తప్పనిసరిగా హాజరు కావలెను.

1) రాష్ట్ర సమన్వయ కర్తలు
2) రాష్ట్ర ఆక్టివిటీ ఇంచార్జులు
3) జిల్లా అధ్యక్షులు
4) జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు

ప్రశాంతి నిలయములో 2021 అక్టోబర్ 15,16,17 తేదీలలో రాష్ట్ర అధ్యక్షులకు, జాతీయ సమన్వయకర్తలకు, అఖిలభారత అధ్యక్షులు మరియు జాతీయ సలహామండలి సభ్యులచే నిర్వహింపబడిన మూడు రోజుల సాధనా శిబిరములోని అంశములు (స్వీయ పరివర్తన ద్వారా సంస్థ పురోభివృద్ధి ధ్యేయంగా సభ్యులు చేపట్టవలసిన వ్యక్తిగత, సామాజిక సాధన) తెలియపరచు ముఖ్య సమావేశము కావున పైన పేర్కొనబడిన బాధ్యులందరు తప్పకుండా హాజరై, చర్చించిన

అంశములను వారి వారి పరిధిలోని వారందరికీ (సమితి, భజన మండలిలోని అందరి సభ్యులకు, భక్తులకు) తెలియపరచి అమలు పరచేలా ప్రత్యేక శ్రద్ధ వహించగలరు.

స్వామివారు అత్యంత ప్రేమతో మనకు అందించిన బాధ్యతలను  మనందరము కలసి స్వామివారిని ప్రార్థిస్తూ సమర్థవంతముగా నిర్వహిద్దాం.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్